





ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ఆర్‌టిసి డిపోలో ఉన్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యు ఎఫ్)ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు మాట్లాడుతూ కందుకూరు డిపోలో కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని సంబంధిత అధికారులు పరిష్కారం చేయడం లేదని వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిపో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ కందుకూరు డిపో అధ్యక్ష కార్యదర్శులు కడియం ప్రవీణ్ , దాసరి రమణయ్య,సహాయ కార్యదర్శి ఎస్ కె రఫ్యూస్, ఉపాధ్యక్షులు డి.మాల కొండయ్య, ప్రచార కార్యదర్శి కె ఎస్ రావు, గౌరవ సభ్యులు ఏ ఎస్ రావు, సిఐటియు నాయకులు ఎస్ఏ గౌస్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

సహకార సంఘాల పాత్ర కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్థిక, అసమానతలు లేని వికసిత భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ పేర్కొన్నారు. ఈనెల14 నుండి నిర్వహిం చుచున్న 71 వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. తొలుత సహకార వారోత్సవాల ముఖ్యోద్దేశం గురించి జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారా మాత్రమే అభివద్ధి సాధ్యమన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతగానో దోహదప డుతుందన్నారు. ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్న సహకార ఉద్యోగులను అభినంది స్తున్నామన్నారు. పాడి పరిశ్రమ, మత్స్య సంబంధ రంగాల్లో బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కషి చేయాలన్నారు. కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన జిల్లాలోని వివిధ సహకార సంఘాల సి ఇ ఓ లకు జాయింట్ కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి తిరుపతయ్య , డివిజనల్ సహకార అధికారి సుధా భారతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి కార్తీక్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :వేర్వేరు చోరీ కేసుల్లో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బాలాజీనగర్ పోలీస్టేషన్‌లో డిఎస్‌పి శ్రీనివాసులురెడ్డి వివరాలు వెల్లడించారు. మారి రంజిత్ కుమార్ అనే వ్యక్తి చోరీలకు పాల్పడుతుంటాడు. నిందితుడు తమిళనాడులోని రాయవేలూరు జిల్లా, వసంతపురం ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించామన్నారు. ఈ నెల 14వ తేదిన రాత్రి సమయంలో గుర్రాల మడుగు సంఘంలో తాళం పగుల గొట్టి ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారని, ఆభరణాలు, నగదు పోయినట్లు బాలాజీనగర్‌లో అద్దూరి విజయకుమార్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో నిందితుడిని ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పట్టుకున్నట్లు వెల్లడించారు.అతని 34 సవర్ల బంగారం, రూ. 5 లక్షలకు పైబడిన వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు నేరచరిత్ర కలిగిన వాడని తెలిపారు.నిందితుడిని అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభను కనపరిచిన సిబ్బందిన ఎస్‌పి అభినందించారన్నారు.

నిత్యావసర ధరలను పెంచి

ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిత్యావసర ధరలను పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల నడ్డి విరుస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళం పుల్లయ్య విమర్శించారు. మండలంలోని ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించి, అనంతరం బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. వ్యవసా య కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చ మధు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంగళం పుల్లయ్య, మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు విద్యు త్ చార్జీలు పెంచి కూటమి ప్రభుత్వం ప్రజల నడుములు విరగొడుతోందని దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీలలో వచ్చే ట్రూ అప్, సర్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వస్తే ఎలాంటి విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్ర బాబు నాయుడు మాట తప్పడం మంచిది కాదన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, వాటి పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, నిరుద్యో గులకు నిరుద్యోగ భతి చెల్లించాలని, కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను పునః ప్రారంభం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.పాపిరెడ్డి పాలెం భూ పోరాట భూ ముల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ప్రభుత్వమే కేటా యించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు బండి శౌరి, మారుబో యిన రాజా, మోచర్ల రాధయ్య, ఇనుమాల కొండయ్య, ఉండ్రాళ్ళ శీనయ్య, వేగూరు వెంకయ్య, భూ పోరాట కమిటీ సభ్యులు కాల్తిరెడ్డి రమణ మ్మ,, ప్రభావతమ్మ, చి న్నబ్బయ్య, నాగభూషణం, కందిపాటి రమణమ్మ, అజ్మ మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.



మాట్లాడుతున్న నాయకులు

కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ సంస్థ పరిధిలోని జెన్కో, ట్రాన్స్‌కో తదితర డిస్కమ్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని, 2022 పి.ఆర్.సి ఎరియర్స్ తక్షణమే చెల్లించాలని, యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ వి.విజయన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్‌లు మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఐ.టి.ఐ విద్యార్హత ఉన్న వాచ్మెన్లు అందరికీ షిఫ్ట్ ఆపరేటర్లుగా అవకాశం కల్పించాలని కోరారు. షిఫ్ట్ ఆపరేటర్ ప్రమోషన్ పొందిన వారికి పాత ఆపరేటర్స్‌తో సమానంగా వేతనాలు అందజేయాలన్నారు. నూతన ఆపరేటర్స్ కు (2019 తరువాత) విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని, అన్ని సబ్ స్టేషన్లలో నైట్ వాచ్ మెన్లను నియమించి కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఖాళీలలో నూతన కార్మికులతో భర్తీ చేయాలని, పని చేస్తున్న ప్రతి కార్మికుడికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అన్ లిమిటెడ్ ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. ఇప్పటికే ఉద్యోగం నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఆఫీసులలో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్స్ , కంప్యూటర్ ఆపరేటర్లను స్కిల్డ్ నుండి హై స్కిల్డ్ గా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు సుబ్రమణ్యం,దండు సునీల్,వసంత్, భాస్కర్,రమేష్, మౌలాలి, అబ్దుల్,హరి,రవి,శ్రీను ఉన్నారు.



ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బాలల హక్కులను పరిరక్షిద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు :బాలల హక్కులను పరిరక్షించాలని లోక్ అదాలత్ న్యాయమూర్తి టి.వాణి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని డి.కె బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో లోక్ అదాలత్ న్యాయమూర్తి టి.వాణి ప్రసంగించారు. ఈ సమావేశానికికళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. బాలల పై వేధింపులు లేని సమాజం కోసం కషి చేస్తామని అతిధులు, విద్యార్థినుల చేత కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు జి. కరుణకుమారి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలో విద్యార్థినిలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. లోక్ అధాలత్ న్యాయమూర్తి టి.వాణి జెండా ఊపి ప్రారంభించారు. డిఎంహెచ్ఒ పెంచలయ్య , డిసిపిఒ బి. సురేష్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌస్, సిడిపిఒ లక్ష్మీదేవి, పిఒ సమత, దిశ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి చెంచు రామారావు, సిఐలు సుబ్బారావు , కష్ణారెడ్డి ,చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డికె జూనియర్ కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ కొండయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణకుమారి, ప్రసన్న, లెక్చరర్లు శ్రీధర్ ,శేషగిరి, శివయ్య, సమత, సుధారాణి, విజయలక్ష్మి, పూర్ణ చంద్రకుమారి, కష్ణ తులసి, రమణారెడ్డి, పెంచల నరసయ్య ఉన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి వాణి

సోషల్ మీడియా కార్యకర్తలకు భరోసా

ప్రజాశక్తి-కందుకూరు : అరెస్టుకు గురైన కందుకూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ అయూబ్ ఖాన్ పఠాన్‌కు బుధవారం కలిసి ఆరెస్ట్ కు సంభదించిన విషయాలకు కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయ సహాయం కల్పించడంతో పాటు, వారికి భరోసా ఇవ్వడం, వారిని పరామర్శిస్తూ పార్టీ నేతలు, సంబంధిత నాయకులు, లీగల్‌సెల్ ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు బుర్రా మధుసూదన్ యాదవ్ భరోసా ఇచ్చారు.



వైసిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : ఇటువలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త తోకల మహేష్ పెద్దకర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి,కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మహేష్ చిత్రపటానికి నివాళి అర్పించారు. వైఎస్ఆర్సిపి నేతలు తోకల కొండయ్య,షేక్ రఫీ,గణేశం గంగిరెడ్డి పాల్గొన్నారు.

నీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని జానకంపేటలో 'జానకంపేటలో దాహం దాహం..' అనే ప్రజాశక్తి కథనంపై స్పందన లభించింది. గుడ్లూరు మండల ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జానకంపేట సర్పంచ్ మొగిలి శివ పార్వతి(భర్త లక్ష్మీనారాయణ) పంచాయతీ కార్యదర్శి టి రవీంద్ర మంచినీటి గ్రామంలో పర్యటించారు. బోరును బాగు చేసి బోరు బావిలోకి అమర్చారు. నేటి నుంచి ట్యాంకుకు నీరు నింపి నీరుని గ్రామానికి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్పంచ్ భర్త లక్ష్మీనారాయణ కాపులూరి విజయభాస్కర్ ఉన్నారు.

నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండల పరిధిలోని నేషనల్ హైవే నుంచి రావూరు, రామా యపట్నం వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు భారీగా నిలిచి పోయింది. దీంతో వాహనచోదకులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడు తున్నారు. ఇక్కడ సుమారు 3 అడుగులుమేర నీరు నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూడాలని కోరుతున్నారు.



'జనవాణి'లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బాధితులు వచ్చారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అర్జీలు స్వీకరించారు. పి మోహన్ రావు అనే బాధితుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వెంకటేశ్వర రావు, కోవూరు నియోజకవర్గం గుడి హరిరెడ్డి, శేఖర్, జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణదారులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పరిధిలోని కందుకూరు, వలేటివారి పాలెం, గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల అన్నీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు డీలర్లు తో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం మండల వ్యవసా యాధికారి కార్యాలయం లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పి సత్యవాణి పాల్గొన్నారు. సత్యవాణి మాట్లాడుతూ అన్ని ఎరువులు ఎం ఆర్ పి రేట్లకు మాత్రమే విక్రయించాలని,రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డు లో అమ్మకపు రెట్లు, నిల్వ చూపించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ .నర్సోజీ రావు , ఎం .శేషగిరి రావు కందుకూరు, వలేటివారి పాలెం, లింగసముద్రం, గుడ్లూరు మరియు ఉలవపాడు మండల వ్యవసాయాధికారులు వి రాము, టీ హేమంత్ భరత్ కుమార్, టి అబ్రహాం లింకన్, వి రవి కుమార్, జె. తిరుమల జ్యోతి పాల్గొన్నారు.



ఎపి జెన్కో ఎదుట కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి జెన్కో ఎదుట ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సామూహిక రాయబారం, నిరసన కార్యక్రమం గేటు ఎదుట నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎపి జెన్కో సిఇని కలిసిన నాయకులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ ఎపి జెన్కోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాదాలలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలన్నారు.సిఐటియు ముత్తుకూరు మండల కార్యదర్శి గోడ భాస్కర్ మాట్లాడుతూ ఎపి జెన్కో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 2022 పి ఆర్ సి అరియర్స్ ను అందజేయాలన్నారు. ఇంకా ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎపీ జెన్కో అధ్యక్షులు చికిరి ఆదిశేషయ్య, సిఐటియు జెన్కో నాయకులు కె నాగరాజు, నాయకులు సుబ్బలక్ష్మి మాట్లాడారు. కార్మికులు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జెన్కో కోశాధికారి బద్వేల్ వెంకటేశ్వర్లు, డి కస్తూరి, వనిత, ఎఅనిల్ కుమార్ , కోటేశ్వరరావు ,పి శ్రీహరి, వి శేఖర్, భాస్కర్ రెడ్డి ,భార్గవ్, అబ్దుల్లా ,మనీ, శివ ,సునీల్ , జే శివ, రాజేష్, రామకష్ణ ,గణేష్ , శ్రీను, జయరాం , మనోజ్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

బోగస్ పట్టాలతో ప్రజలను మోసం చేశారు..

అసెంబ్లీలో ఎంఎల్ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు లో గత వైసిపి ప్రభుత్వం లో జగనన్న కాలనీలో జరిగిన అవినీతిపై బుధవారం మాట్లాడారు.ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలో భారీ అవినీతి జరిగిందన్నారు. జగనన్న లే అవుట్‌లో లబ్ధిదారులకు 1 సెంటు మాత్రమే ఇచ్చారన్నారు. తమ నియోజకవర్గంలో కనీసం లేఔట్ పర్మిషన్ లేకుండా తప్పుడు సర్వే నెంబర్ తో 30 ఎకరాల స్థలంలో 40 కోట్లు విలువ చేసే స్థలంలో 2 సెంట్లు పట్టాల చొప్పున 711 పట్టాలు లబ్ధిదారులకు కోసం ప్రణాళికలు తయారు చేశారు. కానీ లబ్ధిదారులకు మాత్రం 500 పట్టాలు పంపిణీ చేశారు. మిగతా 211 పట్టాలను ప్రభుత్వం వద్ద ఉంచి గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు దళారుల ద్వారా తమ ఇష్టం వచ్చినట్లు అమ్ముకున్నారని ఎమ్మెల్యే అసెంబ్లీ దష్టికి తెచ్చారు . వరాల సాయి నగర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలన్నారు.శాసనసభ ద్వారా మంత్రివర్యులు జగనన్న కాలనీలో అక్రమాలపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు కోరారు.



శాసనసభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

యాదవ్ కార్పొరేషన్ సభ్యులుగా 'జనిగర్ల'

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

తనను యాదవ్ కార్పొరేషన్‌లో సభ్యునిగా నియమించినందుకు సిఎం చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యాదవ్ కార్పొరేషన్ సభ్యులుగా నియమితులైన జనిగర్ల నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. అంకిత భావానికి గుర్తింపుగా, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో తనకు ఈ గౌరవం దక్కినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. నామినేటెడ్ పోస్టుల నియామకంలో భాగంగా మంగళవారం టిడిపి అధిష్టానం నాలుగు కార్పొరేషన్లకు సభ్యులను నియమించింది. యాదవ, గౌడ , మాల, గిరిజన సహకార కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం జరిగింది.ఒక్కో కార్పొరేషన్‌కు 15మంది చొప్పున 60 మంది మెంబర్ల నియామకం చేపట్టారు. ప్రతి కార్పొరేషన్‌లో 12 మంది టిడిప, ఇద్దరు జనసేన, ఒక బిజెపి సభ్యునికి అవకాశం కల్పించారు. అందులో భాగంగా గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజును రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మెంబర్ గా నియమించారు.పస్తుతం కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి టిడిపి గుడ్లూరు మండల అధ్యక్షులుగా జనిగర్ల నాగరాజు ఆయన వెంటే నడిచారు. పార్టీని నమ్ముకుని అంకిత భావంతో పనిచేసినందుకు ఈ గౌరవం దక్కిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా జనిగర్ల నాగరాజు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును కలిసి సత్కరించారు. కృతజ్ఞతలు తెలిపారు.



జనగర్ల నాగరాజు




ఇంటూరిని సత్కరిస్తున్న జనిగర్ల నాగరాజు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థులను గ్రంథాలయాల వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక రేబాలవారివీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడారు. గ్రంథాలయ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ వి నాగేంద్ర రావు, నటరాజ నత్య అకాడమీ శిక్షకురాలు త్రిపుర, ఉత్తమ గ్రంథ పాలకురాలు మంజుల, సౌత్ ఇండియా యోగ గోల్డ్ మెడలిస్ట్ కే సమత, సతీష్ కుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా కందుకూరు పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం బహుమ తులను ప్రదానం చేశారు. పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్‌తోపాటు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దండోరా దాసు మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయుటంలో గ్రంథాలయాలు తోడ్పడుతున్నాయని తెలిపారు. దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్ , సీనియర్ న్యాయవాది పోకూరి కోటయ్య, గ్రంథపాలకురాలు పి.నాగరజని మాట్లాడారు. గ్రంథాలయ సిబ్బందితోపాటు చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు సుబ్బారావు, ఎస్‌కె బాషా ఉన్నారు.



కందుకూరులో..

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని విక్కిరాలపేట కొండి కందుకూరు గ్రామాలలో పొలం పిలు స్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగింది. వి రాము మాట్లాడారు. శనగ వేసే రైతులు తప్పనిసరిగా ట్రీకోడర్మా విరిడి పౌడరు 10గ్రాములు కేజి విత్తనంతో కలిపి విత్తన శుద్ధి చేసి వితుకోవాలని సూచించారు.వ్యవసాయ మార్కెట్ అధికారి షేక్ ఖాసిం, విక్కిరాలపేట గ్రామ వ్యవసాయ సహాయకులు డి రోషిని, కొండి కందుకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కె చంద్రిక ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని నాయుడుపాలెం మరియు చినలాటరపి రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. శేషగిరి, నర్సోజీ , సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులు పి . గీత, జి. జగదీష్ బాబు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని యర్రారెడ్డిపాలెం, లింగసముద్రం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి టి.ఎ.లింకన్ మాట్లాడుతూ వరి నారు మడి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.టిడిపి నాయకులు రాజారపు మాల కొండయ్య,గ్రామ వ్యవసాయ సహాయకులు మనుకిరణ్, యు.రేణుక పాల్గొన్నారు.



లింగసముద్రం మండలంలో..



నిరసన తెలుపుతున్న విఒఎలు

విఒఎలను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విఒఎల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని, వెలుగు యాని మేటర్లందరికీ ఉద్యోగభద్రత కల్పించడంతోపాటు వేతన బకాయిలు చెల్లించాలని, ఇటీవల కాలంలో అక్రమంగా తొలగించిన విఒఏలను విధుల్లోకి తీసుకోవాలని ఏపి విఒఏ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఏపి వెలుగు వి.ఒ.ఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఆమె మాట్లాడుతూ విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.గత వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాలు విఒఏలుగా పనిచేసిన వారందరినీ తొలగించి వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవాలని 2019 నవంబర్ నెలలో సర్క్యులర్ జారీ చేసిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఉద్యోగులు ఆ సర్క్యులర్‌ను రద్దు చేసి విఒఏలకు ఉద్యోగభద్రత కల్పించాలని పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తొలగించిన వారందరినీ విధుల్లోకి తీసుకోవాలని అధికారులు కోర్టు ఆదేశించిందన్నారు. కోర్టు ఆదేశించినా జిల్లా అధికారులు వాటిని లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించామన్నారు.కలెక్టర్ ఆదేశించినా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విఒఎలు సిహెచ్. సుభాషిణి,వి.ఆదిలక్ష్మి, ఉమా, శశీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రక్తదానం


ప్రజాశక్తి-కందుకూరు :మంగళగిరిలోని ఎన్ ఆర్ ఐ ఆస్పత్రిలో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా అరుదైన గ్రూపు రక్తం అవసరం అని సామాజిక మాధ్యమం (వాట్సాప్) ద్వారా తెలుసుకుని, అసెంబ్లీ బందో బస్తు డ్యూటీలో ఉన్న మాచవరం రెడ్డిపాలెం గ్రామస్థులు, కావలి టూ టౌన్ పిఎస్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కాకునూరి మాల్యాద్రి రెడ్డి వెంటనే స్పందించి ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ కి చేరుకున్నారు. రక్తదానం చేశారు. . మాల్యాద్రి రెడ్డి ది అరుదు గ్రూపు అయినందున ఏ సమయంలో అయినా ఎవరు అడిగినా వెంటనే రక్తదానం చేస్తూ ఉంటారు. ఈ సందర్భంగా మాల్యాద్రి రెడ్డి కి పేషెంట్ తరుపు బంధువులు హదయపూర్వక కతజ్ఞతలు తెలియజేశారు.



రక్తదానం చేస్తున్న ఎస్ఐ మాల్యాద్రిరెడ్డి

ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలపై 'తూమాటి' ప్రశ్న

ప్రజాశక్తి-కందుకూరు : శాసన మండలి సమావేశాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపార్టుమెంట్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రశ్నించిన ఎంఎల్‌సి తూమాటి మాధవరావు బుధవారం ప్రశ్నించారు. నవంబర్ నెల మొదటి వారంలో నెల్లూరు, ప్రకాశం,బాపట్ల జిల్లాల్లో జరిగిన జిల్లా రివ్యూ కమిటీ సమావేశాల్లో పాల్గొన్నానని, ఆ మూడు జిల్లాల్లో షుమారు 60శాతం ఉద్యోగులు కూడా లేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపార్మెంట్స్ లో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో వివరించాలన్నారు. భర్తీ విధానంపై కూడా ఆయన ప్రశ్నించారు.



మాట్లాడుతున్న తూమాటి

పన్నులు చెల్లించాలి : కమిషనర్

ప్రజాశక్తి-కందుకూరు : పురపాలక సంఘం పరిధిలోని 16 సచివాలయల అడ్మిన్ సెక్రెటరీలు, ఎమేనిటి సెక్రెటరీలు,వాటర్ వర్కర్స్ వారితో బుధవారం కౌన్సిల్ హాల్ లో సమావేశం జరిగింది. కమిషనర్ కె అనూష మాట్లాడుతూ ఇంటి పన్నులు, నీటి పన్నులు బాకాయిలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ అనూష మాట్లాడుతూ 2024 -2025 ఏడాదికి సంబంధించి ఇంటి పన్నులు, నీటి పన్నులు బాకాయిలు ఉన్న యజమానులు వెంటనే చెల్లించవలసినదిగా కోరారు.

సూపర్ సిక్స్‌కు బడ్జెట్లో నిధులివ్వలేదు..

- ఎంఎల్‌సి పి.చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఎన్నికల్లో హామీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో మొండి చేయి చూపించారని ఎమ్మెల్సీ, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. అందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు కూడా జరుపలేదన్నారు. వైసిపి హయంలో మైపాడు రోడ్డును సుందరంగా తీర్చిదిద్ది నేటి అధికార పార్టీ మంత్రి పొంగూరు నారాయణ రహదారి ఇరువైపుల ఆక్రమణలకు తెర లేపారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, ఖలీల్ అహ్మద్, ఊటుకూరు నాగార్జున, వేలూరు మహేష్, నీలి రాఘవరావు, మొగలపల్లి కామాక్షి దేవి పాల్గొన్నారు.

సిఎంతో సోమిరెడ్డి భేటీ

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : సర్వేపల్లి ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు. బుధవారం రాజధానిలో సిఎంను కలిసి సర్వేపల్లి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులు, పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టుల నిధులు, పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు తదితర విషయాలను సిఎంతో చర్చించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరు, రామస్వామిపల్లి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడిఏ దేవసేనమ్మ వరిసాగులో రైతులు నారుమడి దశ నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపిఈఓ నవాజ్, వివిఏ షేక్ బీబీ ఆయేషా, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని బండగానిపల్లి జి చెరువుపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అంజనేయనాయక్ పంటలను పరిశీలించి మాట్లాడుతూ వరిలో ఆకు ముడత కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : సీజనల్ వ్యాధుల నివారణకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ఈ మధ్య కాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో అక్కడక్కడ ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. దోమకాటు వల్ల జ్వరాలు, అక్కడక్కడ టైఫాయిడ్ లక్షణాలు బయట పడుతున్నాయన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాల రావాలని, పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ప్రజలు జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక గ్రంథాలయంలో 14వ తేదీన ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన, పోటీ పరీక్షలకు విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ కెజిబివి ఎస్‌ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుండి 60మంది విద్యార్థులు హాజరయ్యారు. కెజిబివి ఉపాధ్యాయులు వెన్న సాయి, కల్పన, ఎస్‌ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-దగదర్తి : మండలం కేంద్రమైన దగదర్తి సచివాలయాన్ని ఎంపిడిఒ వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సర్వేపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పిఎసిఎం జియో టాక్ తదితర సర్వేలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ సర్వేలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలంటూ సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పనిలో ఎవరైనా గాని నిర్లక్ష్యం వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కిశోర్ రత్నం' విద్యార్థుల చేయూత



ప్రజాశక్తి-కావలి : స్థానిక తుఫాన్ నగర్‌లో సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు కావలి పట్టణంలోని డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాల విద్యార్థులు "హ్యాండ్స్ టు హెల్పింగ్" ద్వారా చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, వాసవి వనిత లెజెండ్స్ కావలి జోన్ చైర్మన్ కామాక్షి, సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యుడు ఎమ్.చంద్ర శేఖర్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. డాక్టర్ కిశోర్ రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిశోర్ రత్నం పిల్లలు సేవాదృక్పథం పెంపొందించడంలో భాగంగా "హ్యాండ్స్ టు హెల్పింగ్" ద్వారా పిల్లలకు సేవా గుణాన్ని నేర్పిస్తున్నారని తెలిపారు. సంస్థ గౌరవ సభ్యుడు ఎం.చంద్రశేఖర్, వాసవి వనిత లెజెండ్స్ కావలి జోన్ చైర్మన్ కామాక్షి మాట్లాడుతూ డాక్టర్ కిశోర్ రత్నం పాఠశాల యాజమాన్యం వారి దగ్గర చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటుగా సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేయడం అభినందనీయమని తెలిపారు.

'పుచ్చలపల్లి'కి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ఆఫీస్ సూపరింటెండెంట్ పుచ్చలపల్లి సుధాకర్ రెడ్డిని హెల్ప్ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నయ్యర్, ఘనిబాషా, సంస్థ సహచరులు బుధవారం పరామర్శించారు. కావలి రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన కొంత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే పుచ్చలపల్లి సుధాకర్ రెడ్డిని పరామర్శించి త్వరగా ఆరోగ్యం కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్ప్ సేవాసంస్థ అధ్యక్షులు నయ్యర్, ఘనిబాషా, హెల్ప్ సేవా సంస్థ సహచరులు చేయూత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంప్లెక్స్ సమావేశాలు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉర్దూ ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలను బుధవారం జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్.ఖాజామొహిద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్టర్ అపార్‌ను వేగవంతం చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని, ఫాంప్‌-1, 2 మార్కులు ఆన్‌లైన్ నమోదు వంద శాతం పూర్తి చేయాలని కోరారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, అరబీ జిలానిబాషా, నాయబ్‌రసూల్, అల్తాఫ్‌భాషా, తదితరులున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి-కావలి : సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కావలి మండల పరిషత్ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ శాఖ గ్రంథాలయం ఆవరణలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఒ విద్యార్థులు, యువత, పౌర సమాజం గ్రంథాలయం సందర్శించి, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంచుకోవాలన్నారు. విశిష్ట అతిథి సామాజిక వేత్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. శాఖ గ్రంథాలయ అధికారి సునీత ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగస్తులు, పాఠకులు పాల్గొన్నారు.

భవిష్యత్తు చక్కగా మార్చుకోండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపుతూ మీ భవిష్యత్తును మీరే చక్కగా మార్చుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి బాలికలకు సూచించారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో మెప్మా ఐబి అంకయ్య ఆధ్వర్యంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ సహన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విసిడిసి ఉమా, మలలు, మెప్మా నర్సమ్మ, టీచర్ ప్రసన్న, ఆర్పీలు, పొదుపు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

పురిటి బిడ్డల రక్షణకు చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : జన్మనిచ్చిన అనాథ పురిటి బిడ్డలను సంరక్షణకు దోహదపడతామని శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. పారవేయబడిన బిడ్డలను అమ్మిన, కొన్నచట్ట వ్యతిరేక చర్యలు తీసుకోబడునన్నారు. మంగళవారం కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత మాసాన్ని పురస్కరించుకొని దత్తతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.సురేష్, ఎంపిపి సిబ్బంది, ఇమ్యునైజేషన్ రాధిక, ప్రసన్న, ప్రమీల, ఉమ, నిర్మల సుమిత్ర, పద్మావతి, రమణి, నాగ భూషణమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆందోళన




ఉదయగిరి, కావలి ఆర్‌టిసిల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉదయగిరి ఆర్‌టిసి డిపో ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రీజనల్ ఉదయగిరి కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉదయగిరి డిపోలోని సిబ్బంది రెస్టు చిన్నపాటి వర్షానికి ఉరుస్తుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 1/2019 సర్క్యూలర్‌ను తప్పని సరిగా అమలు చేసి జిఒ నెంబర్ 70-71ను సమూలన అనుసరించాలన్నారు. గవర్న మెంట్ సివిల్ సప్లయిన్ ఇచ్చిన సిక్ సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకు సిక్ జీతం కమ్యూటేషన్ ఇవ్వాల్సిన సర్క్యూలర్ ఉన్న ఈ డిపోలో ఆబ్సెంట్ వేసి కోత విధించడం సమంజసం కాదని గవర్నమెంట్ సిక్ ప్రకారం జీతం కమ్యుటేషన్ ఇవ్వాలన్నారు. చిన్నచిన్న డైర్, స్ప్రింగ్, యుటిఎస్ డ్యామేజీ రికవరీలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. ఆఫీసు సిబ్బందికి టాయిలెట్ సౌకర్యం లేక ఇబ్బందులు దృష్ట్యా వెంటనే టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. రన్నింగ్ సిబ్బందికీ, ఎడిసిలకు లీవ్ పొజిషియన్‌లను మెరుగుపరచాలని, లీవులు వాడిన వారికే మరలా, మళ్లీ లీవులు ఇచ్చి అస్సలు పెట్టని వారికి నిరాకరించడం సరికాదని అందరికీ సమ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రీజియన్ బాధ్యులు షేక్.యజ్దాని బాషా, కార్యదర్శి ఎస్ రవి, ప్రచారం కార్యదర్శి షేక్.ఖాన్‌సా, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్.టి.సి. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కావలి డిపో ఎదుట ఆర్.టి.సి. కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.ఆర్. రెడ్డి, అల్లాబాషా, తదితరులు మాట్లాడారు. ఆర్.టి.సి.పి.టి.డి. ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 1/2019 సర్క్యూలర్ ఇప్పటికి అమలు కావడం లేదన్నారు. ఉద్యోగులపై రోజు, రోజుకు వేధింపులు పెరిగి పోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల బిగింపును ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించే విధానం, పెరిగిన ట్రూఅప్ ఛార్జీలను నిలుపుదల చేయాలని బుధవారం ఎలక్ట్రికల్ డిఇ కెఎస్ బెనర్జీకి సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.17వేల కోట్లను ప్రజలపై భారం మోపుతుందన్నారు. స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించి, ప్రజల నుంచి అధిక కరెంటు ఛార్జీలు గుంజాలని చూస్తుందని విమర్శించారు. దానివల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతార న్నారు. ఇప్పటికే రకరకాల పేరుతో కరెంటు ఛార్జీలను పెంచి, ప్రజలపై పాలకులు భారాలు మోపారన్నారు. ఆ కరెంటు బిల్లులే కట్టలేక ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇప్పుడు మరలా రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో కరెంటు ఛార్జీలను పెంచి, మరో మోయలేని భారాన్ని ప్రజలపై మోపుతుంద న్నారు. స్మార్ట్ మీటర్లను బిగిస్తే ప్రజలు, వ్యాపారులు, రైతులపై ఇంకా అధిక విద్యుత్ భారం పడుతుందన్నారు. ఎన్నికల అప్పుడు కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. ప్రజలపై భారాలు మోపి, అదానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూరుస్తున్నా రన్నారు. ఈ విధానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు అమలు చేస్తున్నాయని ఈ విధానాలకు పాలకులు స్వస్తి పలకాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ట్రూఅప్ సర్దుబాటు ఛార్జీలను స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన కరెంటు ఛార్జీలు తగ్గించకపోతే ప్రజా ఆందోళన చేప ట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్‌రావు, యర్రంశెట్టి కృష్ణమోహన్, బి.కృష్ణయ్య పాల్గొన్నారు.

అసెంబ్లీలో 'కాకర్ల' గళం



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి

పేదలకు ఇళ్ల నిర్మాణాల కోసం అసెంబ్లీలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ తన గళం విప్పారు. మౌలిక వసతులే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేయాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కాకర్ల సురేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం ఉదయగిరి అని, కనీస మౌలిక వసతులకు తన నియోజకవర్గ ప్రజలు నోచుకోలేదని, నియోజకవర్గంలోని పేదలకు గత ప్రభుత్వం 7049 ఇళ్లకు అనుమతులు ఇస్తే 642 ఇళ్లను కేవలం 9శాతం పూర్తి చేశారని, వీటిలో ఆప్షన్ 3 ద్వారా 1616 ఇళ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లకు అప్పగించగా కేవలం 26 ఇళ్లను 1.5శాతం మాత్రమే నిర్మించి ఇచ్చారని, ఇప్పటికీ చాలామంది సరైన ఇల్లు లేక వర్షం వస్తే నీటిలో మునిగే ఇళ్లలో కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు. వెనుకబడిన నియోజక వర్గంలోని ఎనిమిది మండలాల్లో ఫ్లోరైడ్ సమస్యను, తాగునీటి సమస్యను అధిగమించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ సృజల స్రవంతి పథకం ద్వారా 8 మండలాలలో 8 మదర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత జలాన్ని ప్రజలకు అందించాలని చూశారు కానీ వాటిలో ఒక్క మండలంలోని మదర్ ప్లాంట్ ద్వారా మాత్రమే ఒకటిన్నర సంవత్సరం తాగునీరు అందించడం జరిగిందని, అనంతరం ఏర్పడిన గత ప్రభుత్వం పూర్తిగా ఎన్‌టిఆర్ సృజల స్రవంతి పథకాన్ని విస్మరించి అన్ని ప్లాంటులను నిర్వీర్యం చేసిందని, తద్వారా 30 వేల కుటుంబాలకు అందించాల్సిన తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం మౌలిక వసతులైన తాగునీరు, పక్కాఇల్లుపై దృష్టి సారించాలని సభాపూర్వకంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అభ్యర్థించారు.

క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమీకరించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

ఉపాధిహామీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సమీకరించు కుని అన్ని గ్రామ పంచాయతిలలో పనులు చేసి లక్ష్యం పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో పనులు జరిగేలా చూడాలని, కొలతల ప్రకారం పని చేయించి రూ.300 వేతనం పొందే విధంగా ఉపాధి కూలిలకు అవగాహన కల్పించాలన్నారు. మండలానికి 1000 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని, వాటికి సంబంధించిన అంచనాలు త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాల న్నారు. మండలానికి మంజూరైన 80శాతం ఉపాధి నిధులతో నిర్మించనున్న కాటిల్ షెడ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ, టిఎ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు కష్టమొస్తే అండగా ఉంటాం..

- ముఖ్యనేతలతో ఎంపి మిధున్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి



మాట్లాడుతున్న ఎంపి మిథున్‌రెడ్డి

వైసిపి కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అందరం కలిసి వస్తామని, ఎవరూ అధైర్యపడొద్దని నెల్లూరు రీజినల్ కోఆర్డినేటర్ ఎంపి మిధున్‌రెడ్డి అన్నారు. బుధవారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నివాసంలో ఆపార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సుమారు నాలుగు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీ సంపూర్ణ విజయం సాధించేలా అందరం కలిసి పని చేస్తామన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ విషయంలో భారీగా జీతాలు ఇస్తామని ప్రకటించిన సిఎం చంద్రబాబునాయుడు దానిని రద్దు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసు విషయంలో వైసిపి ప్రభుత్వం ఏలాంటి తప్పు చేయలేదని, చట్టం తన పనితాను చేసుకుపోయిందని గుర్తు చేశారు. జగన్ మోహన్‌రెడ్డి 16 నెలలు జైల్లో ఉన్నారని, ఆ రోజు ఏ చట్టమైతే పనిచేసిందో, అదే చట్టం చంద్రబాబు విషయంలోనూ ఉందన్నారు. ప్రతిపక్ష హోదా రాకుండా జగన్‌ను అసెంబ్లీకి రమ్మనడం సరి కాదన్నారు. పార్లమెంట్‌లో తమకు గుర్తింపు ఉందని, అసెంబ్లీలో ఎందుకు లేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాసే లేఖలు పట్టించుకోనవసరం లేదన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్ట్ చేసి ఆనందం పొందుతున్నారన్నారు. ఈరోజు ఏం జరుగుతుందో, రేపు అదే జరుగుతుందనే విషయం టిడిపి నేతలు మర్చిపోకూడదన్నారు. కేసులకు భయపడమన్నారు. తాను వైసిపిలోనే కొనసాగుతా నని, కొందరు మీడియా ఛానళ్లలో దుష్ప్రచారం చేస్తున్నా రని, అందులో వాస్తవం లేదన్నారు. సమావేశంలో మాజీ మంత్రి పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంపి గురుమూర్తి, ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరగ మురళీధర్, మాజీ ఎంఎల్‌ఎలు కె.సంజీవయ్య, మేక పాటి విక్రమ్‌రెడ్డి,నాయకులు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి తదితరులున్నారు.

మసీదు తరలింపునకు సమయమివ్వండి..

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు నియోజకవర్గం పడుగుపాడు రైల్వే స్థలంలోని మసీదు తరలింపునకు కొంత గడువు ఇవ్వాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒఎస్‌డి పెంచల్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత సహాయకులు సర్ఫరాజ్, మసీదు కమిటీ సభ్యులు దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ కు వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు నెల్లూరుకు వచ్చిన జిఎంకు ఎంపి సూచనల మేరకు బుధవారం వినతి పత్రం అందించారు. పడుగుపాడు గ్రామంలోని ఇనమడుగు సెంటర్ లోగల మస్జిద్ ఏ మక్కా రైల్వే స్థలంలో ఉన్నదని, దాన్ని తొలగించాలని రైల్వే అధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మసీదును తొలగించేందుకు కొంత సమయం ఇప్పించవలసిందిగా కమిటీ సభ్యులు ఎంపికి విన్నవించారు. ఇదే విషయాన్ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల అరుణ్ కుమార్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం నెల్లూరు రైల్వే స్టేషన్ కు వచ్చిన జిఎం కి మసీదు కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు. వినతిపై సానుకూలంగా స్పందించిన అరుణ్ కుమార్ తప్పకుండా తగిన సమయం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు మసూద్, మక్కా మసీదు కమిటీ సభ్యులు షేక్ అహ్మద్ బాషా, షేక్ షకీల్, షేక్ ఫయాజ్, షేక్ యాసిన్, షేక్ బాషా పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎస్‌టిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరి సబ్ ట్రెజరీ ఇన్‌ఛార్జి ఎస్‌టిఒగా యడవల్లి దయాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఓ బిల్లు విషయంలో లంచం డిమాండ్ చేసి ఎసిబికి పట్టుబడ్డ ఎస్‌టిఒ మమత స్థానంలో ఈయనను ఇన్‌ఛార్జిగా జిల్లా అధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు సబ్ ట్రెజరీ కార్యాలయ ఎస్‌టిఒగా బాధ్యతలు చేపడుతూ ఇన్‌ఛార్జిగా ఇక్కడ బాధ్యతలు చేపట్టామన్నారు. ఉద్యోగులు పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు ఏవైనా ఉంటే సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



ఎంపి మిథున్ రెడ్డికి స్వాగతం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి జిల్లా ముఖ్య నేతల సమావేశానికి నెల్లూరులో మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి విచ్చేసిన నెల్లూరు, రాయలసీమ వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిని ఆత్మకూరు మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నోటి వినయ్‌కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. బుధవారం ఉదయగిరి స్త్రీ శక్తి భవన్‌లో ఉపాధి సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మినీ గోకులాలు సిసి రోడ్ల నిర్మాణాలు డిసెంబర్ 1 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎపిఒ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'తాళ్లూరు' కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండలం సీనియర్ నాయకుడు తాళ్లూరు రమణయ్య నాయుడు కుటుంబ సభ్యులను బుధవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పరామర్శించారు. 11వ తేదీ తాళ్లూరు రమణయ్య నాయుడు మరణించగా పలు కార్యక్రమాలలో తలమను కలిగి ఉన్న జెడ్‌పి చైర్‌పర్సన్ ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తిఅని ఆయన మరణం బాధాకరమన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని రామన్నపాలెం గేట్ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి సుమారు 2: 30 నిమిషాలకు గుర్తు తెలియని వాహనం ఢీకొని బిక్షగాడు చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

సాయిరేఖ జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



జనరిక్ మెడికల్ షాపు ప్రారంభిస్తున్న ఆనం రంగమయూర్‌రెడ్డి

పాండురంగారావు కుటుంబం ఫార్మా రంగంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బిఎస్‌ఆర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరేఖ జనరిక్ మెడికల్ షాపును టిడిపి నాయకులు ఆనం రంగమూయర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి లాంఛనం గా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జనరిక్ మెడికల్ షాప్ అధినేత పాండురంగారావు ఆయన పిల్లలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆనం రంగమయూర్ రెడ్డి మాట్లాడుతూ పాండురంగారావు గత కొన్ని సంవత్సరాలుగా నెల్లూరులో నాణ్యమైన మందులను తక్కువ ధరలకు అందించడంలో సాయిరేఖ మెడికల్ గ్రూప్‌నకు మంచి పేరు సంపాదించుకున్నారని, ఆత్మకూరులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవలు అందించాలన్నారు. నెల్లూరులో అతిపెద్ద డిస్ట్రిబ్యూటర్‌గా ఎదిగారని పెద్ద మొత్తం మందులను సప్లయి చేయగల సామర్థ్యం ఉన్న వ్యక్తి పాండురంగారావు అని అన్నారు. ఫార్మా రంగంలో ఆ కుటుంబం ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. అనంతరం పేద ప్రజలకు దుప్పట్లు అందజేసి మధ్యాహ్న భోజనం కల్పించారు. డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్ రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నలిశెట్టి శీనయ్య, కౌన్సిలర్ గందళ్ల వేణు, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో రైల్వే పరిశ్రమను ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట



చిత్రపటం అందజేస్తున్న కమిటీ సభ్యులు

విజయవాడ డివిజన్ రైల్వే పరిధిలోని బిట్రగుంటలో రైల్వేకు సంబంధించిన ఏదోక పరిశ్రమ ఏర్పాటు చేసి బిట్రగుంటకు పూర్వ వైభవం తెచ్చే విధంగా చేయాలని, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేతలు షేక్ నూరుద్దీన్, మెతుకు రాజేశ్వరీ, బత్తుల రవిచంద్ర, షేక్ జహీర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ బిట్రగుంట పూర్వ వైభవానికి చిహ్నంగా బిట్రగుంట లోకోషెడ్ చిత్రపటాన్ని నెల్లూరుకు వచ్చిన విజయవాడ రైల్వే జనరల్ మేనేజర్‌కు అందజేసి బిట్రగుంట పూర్వ వైభవం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి బిట్రగుంటలో ఏదోక రైల్వే పరిశ్రమ ఏర్పాటు చేయాలని, బిట్రగుంట నుండి తిరుపతికి మెమో రైలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. విజయవాడ రైల్వే జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నేటికీ దక్షిణ మధ్య రైల్వేలో బిట్రగుంట ప్రత్యేక స్థానం ఉందన్నారు. భవిష్యత్తులో బిట్రగుంట పూర్వ వైభవం వచ్చేలా తమవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. అభివృద్ధి కమిటీ నేతలు ఎకె భాగ్యరాజ్, ఎకె ఆరోగ్యరాజ్, తుమ్మల వెంకయ్య, నూకసాని శ్రీనివాసులు, పులివెందుల గోవిందరాజులు, రాజన్న, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో నివాసం.. వరికుంటపాడులో ఉద్యోగం..

- పొదుపు సంఘాలను గాలికొదిలేసిన వైనం
- ఇదీ వరికంటపాడు ఎపిఎం తీరు అని వెల్లువెత్తుతున్న విమర్శలు

ప్రజాశక్తి-వరికుంటపాడు



పని వేళల్లో ఖాళీగా దర్శనమిస్తున్న ఎపిఎం కుర్చీ



ఎదురుచూస్తున్న పొదుపు సభ్యులు

గ్రామీణ ప్రాంత మహిళల్లో ఆర్థిక స్వాలంభన పెంపొందించే దిశగా ప్రభుత్వం సంఘ బంధాలను పొదుపు సంఘాలను ఏర్పాటు చేసింది. ఈ పొదుపు సంఘాల పనితీరు పర్యవేక్షించేందుకు సిసిలను, సిసిలపై ఆజమాయిషీ కలిపి పొదుపు సంఘాల్లో లోటుపాట్లు చక్కదిద్దేందుకు ఎపిఎంలను ప్రభుత్వం నియమించింది. ఏ మండలంలో విధులు నిర్వహిస్తారో.. ఆ మండలంలో నివాసం ఉంటూ పొదుపు సంఘాల పురోగతి కోసం పాటుపడాల్సిన వరికుంటపాడు ఎపిఎం ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేయడంతో పొదుపు సంఘాలపై పర్యవేక్షణ కొరవడింది. మండలంలో ఉన్న పొదుపు గ్రూపులు కానీ సంఘ బంధాలు కానీ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా రికవరీలు కూడా లేకుండా ఆర్థిక స్వాలంభన కాదు కదా.. ఆర్థిక అసమానతలకు దారి తీసే విధంగా తయారవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేసే చోటే నివాసం ఉండాలి. వేలాది రూపాయల వేతనంతో పాటు ప్రతినెలా హెచ్‌ఆర్‌ఎలు ప్రభుత్వం నుంచి తీసుకుని తీసుకుంటూ 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న కలిగిరిలో నివాసం ఉంటూ చుట్టపు చూపుగా వరికుంటపాడుకు వచ్చి విధులు నిర్వహిస్తున్న ఎపిఎంపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకు కార్యాలయానికి వచ్చి మండలంలో ఉన్న పొదుపు సంఘాల పర్యవేక్షణ బాధ్యత చేపట్టి లోటుపార్టులో సరిదిద్దాల్సిన ఎపిఎం ఉదయం 12 గంటలకు కార్యాలయానికి చేరుకుని సంతకం పెట్టి మధ్యాహ్నం మూడు గంటలకే తిరిగి జిల్లా కేంద్రానికి ప్రయాణం కావడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వరికుంటపాడు మండలంలో 720 పొదుపు సంఘాల గ్రూపులు, 15 వికలాంగుల గ్రూపులు ఉన్నాయి. చుట్టపు చూపుగా విధులు నిర్వహించే అధికారులు ఇన్ని గ్రూపులను పర్యవేక్షించడం గాడిన పెట్టడం అసాధ్యమని స్థానికులు అంటున్నారు. ప్రతినెలా ప్రభు త్వాన్ని మోసం చేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్నామంటూ హెచ్‌ఆర్‌ఎ తీసుకుంటూ ప్రభుత్వాన్ని నిలువునా మోసం చేయడంతో పాటు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను సైతం గాలికి వదిలేసిన అధికారులపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పై విషయంపై వరికుంటపాడు మండల ఎపిఎంను వివరణ కోరగా.. స్థానికంగా ఉండి విధులు నిర్వహించేందుకు తనకు వీలుపడదని, ఉన్నతాధికారుల అనుమతితోనే తాను వస్తూ.. పోతూ.. ఉన్నానని తాను హెచ్‌ఆర్‌ఎ తీసుకోవడం లేదని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేస్తున్నానని వివరణ ఇచ్చారు. ఉన్నతాధికారులకు తెలియజేసిన వచ్చే నష్టం ఏమీలేదని ఆయన స్పష్టంగా వివరణ ఇచ్చారు.

ఎస్‌టిఒను కలిసిన యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి



: ఉదయగిరి ఉప ఖజానా కార్యాలయం ఇన్‌ఛార్జి ఎస్‌టిఒ దయాకర్‌ను ఉదయగిరి మండల యుటిఎఫ్ శాఖ ఉపాధ్యాయ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, నూతన అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, హనీఫ్ సుబ్బారెడ్డి, ఫణిరాజ, రామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా కో-ఆపరేటివ్ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి :



ఉదయగిరి మండల పొదుపు సమైఖ్య ఆధ్వర్యంలో కో-ఆపరేటివ్ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయం ఎదుట మానవహారం ఏర్పడి పలువురు సిసిలు మాట్లాడుతూ పొదుపు సంఘాల బలోపేతం కోసం సకాలంలో రుణాలు చెల్లించే విధంగా పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పొదుపు మహిళలు, ఎంఎస్‌ఒబి గ్రూప్ సభ్యులు, సిసిలు శ్రీనివాసులు, అనిల్, రత్నకుమారి, పలువురు పాల్గొన్నారు.

ఉపాధిలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషన ల్ ప్రోగ్రాం ఆఫీసర్, అచ్చుయ్య హెచ్చరించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన గ్రామీణ ఉపాధి హామీ పథకం విధి విధానాలను గురించి వివరించారు, మండలంలో మొత్తం 8000 జాబ్ కార్డులు ఉండ గా అందులో 4000 అమలులో ఉన్నాయని తెలిపారు.కూలీలకు ఇస్తున్న వేతనం పని సమయాలు నిర్ణీత కొల తలు విషయాలను తెలిపారు. ఒక్క కిలోమీటర్‌కు 15 మీటర్లు 2 కిలోమీటర్లకు 7,500మీటర్లు మూడు కిలోమీ టర్లకు 5 మీటర్లుకు పనులు జరుగుతా యన్నారు. ఇందుకు వేతనంగా 300 చెల్లిస్తున్నట్లు చెప్పారు. పనిసమయంలో కావలసిన అన్ని వసతులు, అత్యవసర సమయాలలో మెడికల్ కిట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాక ప్రమాద బీమా అమలు చేస్తున్నామన్నారు. ఇసుకపాలెం, కోవెరపాలెం, వెంకన్నపాలెం, పోట్లపూడి, చిన్న చెరుకూరు గ్రామాలలో, ప్రస్తుతం పనులు లేవన్నారు, ఉపాధి హామీ క్షేత్ర సహా యకులు నియమ నిబంధనలు అనుసరించి పనిచేయా ల్సి ఉంటుందని, అలాకాకుండా, ఎక్కువమంది కూలీల కు బిల్లులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలియజేశారు, కొన్ని పంచాయతీలలో ఎక్కువ మందికి మస్టర్ లో హాజరు వేస్తున్నట్లు గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చారని, విచారణలో నిర్ధారణ అయితే చ ర్యలు తీసుకొంటామని ఏపిఓ అచ్చయ్య స్పష్టం చేశా రు. సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కిషోర్ వికాస్ కార్యక్రమం పై అవగాహన

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నివారణ తదితర అంశాలపై అవగాహన నిర్వహిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు హరికృష్ణ, ఉపాధ్యా యులు, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు సావిత్రి, విజయలక్ష్మి, సుశీలమ్మ, షాకిర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి-కొడవలూరు: రైతులు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే ఎరువులను వాడుకోవా లని కొడవలూరు మండల వ్యవసాయ అధికారిని సిహెచ్‌ఎస్ లక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భూసార పరీక్షల ఫలితంగా ఎరువులను వాడడం వల్ల నాణ్యమైన పంటను పండించుకోవడమే కాకుండా సాగు ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు. కౌలుదారులు అందరూ సాగు చేసేటటువంటి పొలానికి సంబంధించి కౌలు దారు కార్డులు సంబంధిత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విఆర్‌ఒలను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు వివిధ ఆక్సినేషన్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి వెంకట్రావు ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి. శ్రీ శివ జ్ఞాన, వీఆర్వో లు మల్లికార్జున్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయండి

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుం టున్నట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ చెప్పారు. బుధవారం మండలంలోని లేగుంటపాడు గ్రామంలో ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పండించిన పంటలను ఎగుమతులు చేయడానికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల్లో మొదట రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సేకరించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రగతి యువ కేంద్రంలోని సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రీ హైడ్రేషన్ యూనిట్, కలెక్షన్స్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, నాబార్డ్ డీడీఎం బాబు, మండల ఉద్యానవన శాఖ అధికారి ప్రసన్న, మండల వ్యవసాయ శాఖ అధికారి ఇందిరావతి, తహశీల్దార్ నిర్మలానంద బాబు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు గునపాటి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

రైతుల అభ్యున్నతికి పోర్టు కృషి



రైతులకు స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లోని రైతుల అభ్యున్నతికి ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని కృష్ణ పట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్ వెల్లడించారు. బుధవారం పోర్టులో కృష్ణపట్నం రైతు ఉత్పత్తిదారులు, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రై తుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జగదీశ్ పటేల్ మాట్లాడు తూ పోర్టు పరిసర ప్రాంతాల రైతుల అభ్యున్నతికి ఆదాని సంస్థ కృషి చే స్తుందన్నారు. అందులో భాగంగానే రైతులతో సొసైటీ ఏర్పాటు చేసి సొసైటీ ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలతో పాటు స్ప్రేయర్లు, జిప్సంలను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా కృషి విజ్ఞాన్ కేం ద్ర శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసా య పద్ధతులతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు సలహాలను అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ అధికారులు గోపి నాయక్ (కషి సహాయ సంచాలకులు), కార్తిక్ (ఉద్యాన శాఖ అధికారి), భవాని (వ్యవసాయ అధికారి), సాంధ్య (మైక్రో ఇరిగేషన్ అధికారి), గ్రామ వ్యవసాయ సహాయకులు నాసిఫా, విజయ, వెంకట కష్ణ లు ప్రభుత్వ సబ్సిడీలు పథకాలపై రై తులకు అవగాహన కల్పించారు. ఆ దానీ ఫౌండేషన్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ రాజేష్ రంజన్, సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్. రమేష్ బా బు, అరుణ్, రవీంద్ర శైఖ్, షాహుల్, హమీద్, వ్యవసాయ చీఫ్ మెంటర్ డాక్టర్ ఆర్. సెల్వరాజ్ రైతులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26 న నెల్లూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని టీపీగూ డూరు, ఇసకపాలెం, పేడూరు, కొలిదిబ్బ గిరిజన సం ఘంలలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈనెల 26 ఉదయం 10 గంటలకు గాంధీ బొమ్మ దగ్గర నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగే ర్యాలీ, అనంతరం ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పార్టీ సానుభూతిపరులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

డిమాండ్స్ : పాపిరెడ్డి పాలెం ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, రైతులకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిటీ కమిషన్ సిఫారసు చేసిన విధంగా సమగ్ర పంటల ఉత్పత్తి విజయానికి 50 శాతం కలిపి పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని, గ్రామాలలో జరిగే ఉపాధి హామీ పనులలో యంత్రాలతో కాకుండా మనుషులతోనే చేయించాలని, మెటీరియల్ కాంపోనెంట్ తగ్గించాలని, సోమశిల డ్యాం ఆఫ్రాన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పంట కాలువల పూడిక డ్రైన్లు బాగు చేసే కార్యక్రమాలకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండి శౌరి, మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, అజ్మ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం..

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట

మండల పరిధిలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి డి.సాయి ప్రసాద్ హాజం య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహోన్నత వ్యక్తుల ఆశయాలను గుర్తించుకుంటూ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని, గోలు నిర్దేశించుకున్నప్పుడు ఉన్నతంగా ఉండాలని తెలియజేశారు. ఆ తర్వాత గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఠాగూర్ స్కూల్ కరస్పాండెంట్ దొరస్వామి రెడ్డి, ప్రధానో పాధ్యాయులు సిహెచ్ రమణారెడ్డి, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని చంద్రశేఖరపురంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం తనిఖీలు చేప ట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అక్కడ ఉన్నటువంటి వంటగదులును ,స్టోర్ రూములును వారు పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు రోజుల నుండి పాఠశాలలో జరుగుతున్న పిల్లలు అనారోగ్యం కారణాల దృష్ట్యా పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నాయని భోజన వసతులలో కొన్ని మార్పులు చేయాలని చెప్పారు. తాగునీరు ఆరో ప్లాంటు ఆరు నెలల నుంచి రిపేర్ లో ఉందన్నారు. తాగునీరు కలుషితమై ఉండడం గమనించారు.ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నీరజ కొడవలూరు మండలం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, ఎఎన్ఎంలు హెల్త్ సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలిపారు.



సన్మానిస్తున్న దృశ్యం

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు :ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకుని పుస్తక పఠనం అలవర్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కుమార్ రాజా చెప్పారు. ఆయన బుధవారం కొడవలూరు గ్రంథాల యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ఎంతోమంది గ్రంథాల యాలను ఉపయోగిం చుకుని మేధావులు అయ్యారని తెలిపారు. అనంతరం ఆయన ముగ్గురు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహు మతులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ప్రధానోపా ధ్యాయులు వెంకయ్యకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో యోగ గోల్డ్ మెడలిస్ట్ సమత, లైబ్రరీయన్ కె రాజేశ్వరి, అధికారులు, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్స్ అందజేస్తున్న విద్యార్థినులు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు “

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: విజ్ఞాన కరదీపికలు గ్రంథాలయాలని, ప్రతి ఒక్కరూ చరవాణికి సెలవు ప్రకటించి పుస్తక పఠనం చేయాలని గ్రామీణాభివృద్ధి విస్తరణ అధికారి ఎం. నారాయణరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో బుధవారం 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతిరోజూ గ్రంథాలయాలను సందర్శించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వం, దేశభక్తి, క్రమశిక్షణ అలవడతా యన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశ ప్రథమ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశార్తు గండికోట సుధీర్ కుమార్ కు “జ్ఞాన జ్యోతి” పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్, బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత, డివిఎన్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయులు సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.